Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

# ఇకపై అమెజాన్ పే నుంచి కూడా...

న్యూఢిల్లీ: ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ వస్తువులు, నిత్యావసరాలు విక్రయించడంతో పాటు, బిల్లు చెల్లింపుల సేవలను కూడా అందిస్తున్న సంగతి తెలిసిందే. అమెజాన్ పే ద్వారా వ్యాలెట్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చింది. తాజాగా అమెజాన్ పే ద్వారా వినియోగదారులు తమ బ్యాంకు ఖాతా నుంచి మరో బ్యాంకు ఖాతాకు నగదు బదిలీ చేయవచ్చు. ఈ మేరకు పర్సన్ టు పర్సన్ పేమెంట్స్‌ను ఆండ్రాయిడ్ మొబైల్ వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చినట్లు అమెజాన్ సోమవారం వెల్లడించింది.

'ఆండ్రాయిడ్‌లో అమెజాన్ యాప్ వినియోగిస్తున్న వారికి విస్తృతమైన షాపింగ్, చెల్లింపు సేవలను అందించడమే కాకుండా, మరిన్ని అదనపు సేవలను జోడించాం. ఇక నుంచి వినియోగదారులు ఇతర వ్యక్తులకు నగదు చెల్లింపులు కూడా చేయొచ్చు. తమ మొబైల్‌లోని సదరు కాంటాక్ట్ నెంబర్‌ను ఎంపిక చేసుకుని వారికి నగదు బదిలీ చేయొచ్చు' అని అమెజాన్ పే డైరెక్టర్ వికాస్ బన్సల్ తెలిపారు. అమెజాన్ పే రిజిస్టర్ కస్టమర్ అయితే, దానిని అమెజాన్ తేలిగ్గా గుర్తిస్తుందని, సులువుగా నగదును బదిలీ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఒక వేళ అమెజాన్ పే యూపీఐ రిజిస్టర్ కాకపోయినా, భీమ్ యూపీఐ ఐడీ ద్వారా నగదు పంపుకోవచ్చని వెల్లడించారు. ప్రారంభ ఆఫర్ కింద నగదు బదిలీ చేసే వినియోగదారులు రూ.120 వరకూ క్యాష్‌బ్యాక్‌ను పొందవచ్చని పేర్కొన్నారు. అమెజాన్ పే ద్వారా జరిగే చెల్లింపులు చాలా భద్రంగా ఉంటాయని తెలిపారు.